# Pre Event Press Coverage of Medical Camp - 09-03-2012

## 11న ఈసీఐఎల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**కుషాయిగూడ, న్యూస్‌టుడే:** ఈసీఐఎల్ కంపెనీ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ పథకం కింద ఈనెల 11న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కంపెనీ యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా బొమ్మలరామారం మండలం చీకటిమామిడి గ్రామంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో అన్ని వైద్య పరీక్షలతో పాటు ఎక్స్‌రే, సిటీస్కాన్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

Eenadu

## 11న ఉచిత వైద్య శిబిరం

**బొమ్మలరామారం, మార్చి 8 (కెఎన్ఎన్) :** మండలంలోని చీకటి మామిడి గ్రామంలో ఈ నెల 11న ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిమ్స్ వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చీఫ్ సూపరిండెంటెంట్ జి రోజ్ కర్, సీనియర్ మేనేజర్లు వై. లక్ష్మీనారాయణలు గురువారం తెలిపారు. వైద్య శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ధర్మ రక్షక్ అయప్ప శ్రీ. ఇసిఐ ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వై ఎస్ మయ్య హాజరవుతున్నట్లు వారుతెలిపారు.

Andhra Prabha

## 11న చీకటి మామిడిలో వైద్య శిబిరం

బొమ్మలరామారం, మార్చి 8: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 11న మండలంలోని చీకటి మామిడి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ చీఫ్ సూపరిండెంట్ రోజ్‌గార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిసర ప్రాంతాల ప్రజలు దీర్ఘ కాలికంగా ఎదుర్కొంటున్న వ్యాధులను నయం చేసేందుకు మారు మూల గ్రామీణ ప్రాంతమైన చీకటిమామిడిలో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నిమ్స్ డైరెక్టర్ ధర్మరక్షక్‌అయ్యాపతి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

Andhra Bhoomi

## Free Medical Camp Today

Electronics Corporation of India Ltd will organise a free medical camp at Cheekatimamidi village in Nalgonda district on Sunday to commemorate Women's Day.

Indian Express

## 11న చీకటిమామిడిలో ఉచిత వైద్య శిబిరం

బొమ్మలరామారం, మార్చి 8 (టీన్యూస్) : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఈసీఐఎల్ ఆధ్వర్యంలో ఈనెల 11న ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు కంపెనీ సీనియర్ మేనేజర్ లక్ష్మీనారాయణ, చీఫ్ సూపరింటెండెంట్ రోజ్‌కార్ తెలిపారు. మండలకేంద్రంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా నిమ్స్ ఆస్పత్రి డాక్టర్ల సహకారంతో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో క్యాన్సర్, మధుమేహం, నేత్ర, కిడ్నీ సంబంధ వ్యాధులపై ప్రముఖ డాక్టర్లచే పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామని పేర్కొన్నారు. నిమ్స్ డైరెక్టర్ ధర్మరక్షక్ అయ్యపాటి, ఈసీఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వైఎస్ మయ్యా తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

Namaste Telangana

## ఈ నెల 11న ఉచిత వైద్య శిబిరం

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 11న ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ రోజ్‌గార్, లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిమ్స్ డైరెక్టర్ ధర్మరక్షక్ అయ్యపతి, ఇసిఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వై.ఎస్.మయ్య హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

Surya

## 11న నిమ్స్ డైరెక్టర్ రాక

బొమ్మలరామారం, మార్చి 8 (ఆన్‌లైన్): మండలంలోని చీకటిమామిడి గ్రామంలో 11న ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ధర్మరక్షత్ అయ్యపతి, ఈసీఐఎల్ ఎండీ వైఎస్ మయ్య హాజరవుతున్నట్లు ఈసీఐఎల్ చీఫ్ సూపరిండెంట్ రోజుకర్, సీనియర్ మేనేజర్ లక్ష్మీనారాయణ తెలిపారు.

Andhra Jyothi

## 11న ఉచిత వైద్యశిబిరం

**కుషాయిగూడ, న్యూస్‌లైన్:** కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) ఆధ్వర్యంలో ఈనెల 11న ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పీఆర్ఓ లక్ష్మి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా, బొమ్మల రామారం మండలం, చీకటిమామిడి గ్రామంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

Sakshi

## नि:शुल्क चिकित्सा शिविर 11 को

**हैदराबाद, 8 मार्च-(मिलाप ब्यूरो)** केन्द्र सरकार के उपक्रम नगर स्थित इलेक्ट्रॉनिक्स कॉर्पोरेशन ऑफ इंडिया की ओर से आगामी रविवार, 11 मार्च को नलगोण्डा जिला, बोम्मलारामारम मंडल के चीकटीमामिड़ी ग्राम में नि:शुल्क चिकित्सा शिविर का आयोजन किया जाएगा। यह आयोजन अंतर्राष्ट्रीय महिला दिवस के उपलक्ष्य में किया जा रहा है। इसमें विशेषज्ञ चिकित्सक हाईटेक मोबाइल मेडिकल वैन, जिसमें एक्स-रे तथा किडनी स्कैन के चित्रों को सेटलाइट के जरिये अपलोड करने की व्यवस्था रहेगी और इन चित्रों के आधार पर निम्स के चिकित्सक अपनी राय देंगे। इस शिविर में विशेष रूप से महिलाओं के रोगों की जाँच की जाएगी।

ईसीआईएल के चेयरमैन तथा प्रबंध-निदेशक वाई.एस. मय्या मुख्य अतिथि के रूप में उपस्थित रहेंगे, जबकि निम्स के निदेशक डॉ. धर्मरक्षक अय्यापाटी विशेष अतिथि होंगे।

Hindi Milap

